26vzm15:26vzm15.qxd 25-03-2026 22:04 Page 1



## ప్రతి మహిళా సంపన్నకారి కావాలి : ఏపీఎం



చీపురుపల్లి, మార్చి 25, ప్రభాతవార్త : వ్యాపార అభివృద్ధితో ప్రతి మహిళా సంపన్న కారి కావాలని మండల సమాఖ్య ఏపిఎం ఎన్. అప్పలనాయుడు అన్నారు. బుధవారం నాడుచీపురుపల్లి మండల సమాఖ్య కార్యాలయంలో "సంపన్నకారి" కార్యక్రమం పైన శిక్షణ కార్యక్రమం వి ఏ ఓల కు, సిఆర్ పిలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపిఎం ఎన్ అప్పలనాయుడు మాట్లాడుతూ ఇప్పటికే స్వయం సహాయక సంఘ మహిళలు నిర్వహిస్తున్న వ్యాపార కార్యక్రమాలు ను, మరింతగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వ్యాపార అభివృద్ధిని చేయడానికి సంబంధించి పలు సూచనలు చేశారు. సరిఅయిన మార్గదర్శనం, ఆర్థిక సహాయం, వ్యాపార శిక్షణలు మరియు మరిన్ని అవకాశాలు కల్పించడం కోసం రూపొందించబడిందే అన్నారు.. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళా వ్యాపారాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రముఖ విద్యాసంస్థ ఐఐఎం విశాఖపట్నం కలిసి పనిచేస్తాయి అని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎం ఎం ఎస్ అధ్యక్షులు కే. దమయంతి, సీసీలు, వివో ఏ లు, సిఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు సీఆర్పీ, వీవోఏలకు శిక్షణ



గరివిడి, మార్చి 25, ప్రభాతవార్త : వెలుగు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, విలేజ్ ఆర్గనైజేషన్ ఆసిస్టెం ట్‌లకు ప్రతీ మహిళా వ్యాపార వేత్తగా ఎదగాలని కోరుతూ ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. సంపన్న మహిళగా ఎదగాలని, వ్యాపార వేత్తలుగా నిలవాలని వెలుగు ప్రతినిధులు కోరారు. శిక్షణ అంశాలను వెలుగు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులకు శిక్షణ పొందిన సి ఆర్ పి లు, వి ఓ ఏ లకు తెలపాలని వివరించారు. కార్యక్రమంలో వెలుగు ఏ పి ఎం ఎస్. ధనలక్ష్మి, లీగల్ కో ఆర్డినేటర్ దుర్గా ప్రసాద్, సి సి లు సత్యనారాయణ, నాగభూషణ్, ఆదినారాయణ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాల సందర్శన



దత్తిరాజేరు, మార్చి 25, ప్రభాతవార్త: మండల పరిధిలో గల రామచంద్రపురం షికార్గంజిగ్రామ సచివాల యాలను డిఎల్‌డిఓ కిరణ్ ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు సచివాలయ సిబ్బంది హాజరు పనితీరు రికార్డులను పరిశీలించారు ప్రజల యొక్క సమస్యలను సచివాలయంలో పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని సిబ్బంది సూచించారు. పిజిఆర్ఎస్ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రధానంగా ఇంటి పని 100 శాతం అవ్వాలన్నారు. ఇంటింటి సర్వే వేగవంతంగా చేయాలన్నారు. గ్రామాల్లో త్రాగునీరు సమస్య ఉండకుండా చూడాలన్నారు.

## సర్పంచులు, ఎంపీటీసీలకు ఘన సత్కారం





నెల్లిమర్ల, మార్చి 25, ప్రభాతవార్త : నెల్లిమర్ల మండలానికి చెందిన ప్రజాప్రతినిధుల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు కొనియాడారు. సర్పంచ్, ఎంపీటీసీ సభ్యుల పదవీ కాలం ముగుస్తున్న సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంబల్ల సుధారాణి ఆధ్వర్యంలో బుధవారం సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు చేతుల మీదుగా దుశ్శాలువలు కప్పి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మా ట్లాడుతూ గత ఐదేళ్లలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఆయా గ్రామాలకు సేవలందించి, అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. ప్రజాప్రతినిధులకు పార్టీలకు అతీతంగా భవిష్యత్తులో అవస రమైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ సుధారాణి మాట్లాడుతూ ఐదేళ్ల పాటు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నతమైన పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసీపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబల్ల శ్రీరాములనాయుడు, ఎంపీడీఓ రామకృష్ణ రాజు, తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ ఎంపీడీఓలు శంకర్ జగన్నాథ్, రవికుమార్, సర్పంచులు ఎంపిటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## హెూటల్ ఓనర్స్‌కు కమిషనర్ వార్నింగ్..!



సాలూరు, మార్చి 25, ప్రభాతవార్త : జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ టిటి రత్నకుమార్ టౌన్ లో హోటల్స్ నడుపుతు న్నయజమానులకు ప్రతేక సమావేశం నిర్వహించారు. అలాగే ఓనర్స్ నిబంధనలు అతిక్రమిస్తే హోటల్స్ లైసెన్సు రద్దు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. కమీషనర్ చెప్పిన రూల్స్ ప్రకారం ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నుండి తప్పనిసరిగా లైసెన్స్ పొంది దాన్ని హోటల్లో గోడపై ప్రదర్శించాలని చెప్పారు. అంతేకాకుండా హోటల్స్ పరిసరాలను ప్రతిరోజు పరి శుభ్రంగా ఉంచుకోవాలని కుక్కింగ్ చేసే వంటవారు ఇంకా సర్వీస్ చేసే పనివారు శుభ్రత పాటించాల న్నారు. అలాగే ఆహార పదార్థాల తయారీలో కల్తీలేనినూనెలు, కలర్, టేస్టింగ్ సాల్ట్ వంటి కెమికల్ వస్తువులను ఉపయోగించకుండా నాణ్యమైన ఆహార పదార్థాలను విక్రయించాలని పలు సూచనలు చేసారు. శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయ ప్రతిష్ట మహెూత్సవంలో బంగార్రాజు



నెల్లిమర్ల, మార్చి 25 ప్రభాతవార్త : కందివలస గ్రామంలో నిర్వహించిన కోదండ రామస్వామి వారి దేవాలయ ప్రతిష్ఠ.. మహోత్సవంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంగార్రాజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటి ప్రతిష్ఠ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో భక్తి భావాన్ని మరింత పెంపొంది స్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గణేష్ ,ఎంపీటీసీ సత్తిబాబు, మాజీ సర్పంచ్ ముత్యాల రమణ ,మాజీ ఉపసర్పంచ్ వెంకటప్పరావు , ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనపై విస్తృత ప్రచారం



లక్కవరపుకోట, మార్చి 25, ప్రభాతవార్త: క్షయ (టీబి) వ్యాధి నిర్ములనకి అందరు నడుం బిగించాలి అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎల్. కోట డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఎల్ కోట గ్రామం లో పి ఎచ్ సి సిబ్బంది డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీ ."అవును మనము క్షయ వ్యాదిని అంతము చేయగలము " అనే నినాదముతో నిర్వహించడం జరిగినది. "ప్రజల భాగస్వామ్యతో ఇది సాధ్యం"అనే నినాదంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజు నుంచి 100 టీబీఎంబీఏ (టీబీ ముక్త్ భారత్ అభియాన్ ) కార్యక్రమం జరుగుతుంది అని, ఈ 100 రోజుల పాటు అన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు, టీబీ నిర్ధారణ పరీక్షలు పీహెచ్ నందు విస్తృత స్థాయిలో జరుగుతాయి అని తెలిపారు. టీ బి అనేది ముఖ్యం గా పొగ మధ్య పాణం అలవాటు వున్న వారిలో అలాగే పోశఖాహర లోపం వలన వ్యాధి నిరోధక శక్తి వలన శరీరంలోని ఊపిరి తిత్తులు ఎముకలకు ఇతర అవయవాలకి వచ్చే అవకాశం ఉందని క్షయ నివారణకు డాట్స్ అనే మందులు ప్రభుత్వం ఉచితం గా అందిస్తుంది అని, ఏడ తెరిపి లేని దగ్గు జ్వరం కళ్లే లో రక్తం జీరలు పడటం ఆకలి తగ్గి భక్క చిక్కి పోవడం వంటి లక్షణాలు కన్పిస్తే డాక్టర్‌ని సంప్రదించి కపం పరీక్షలు చేసుకోవాలి అని డాక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సూపెర్వైసర్స్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సర్పంచులే కీలకం : ఎమ్మెల్సీ



శృంగవరపుకోట, మార్చి 25, ప్రభాతవార్త గ్రామాభివృద్ధికి సర్పంచ్ లే కీలకమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. బుధవార ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ మంచినీటి భద్రత సామాజిక భాగస్వామ్యం అనే అంశంపై సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించవలసిన భాద్యత ఉందన్నారు. అనంతరం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ లకు ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎస్.సోమేశ్వరావు, సర్పంచ్ ఎంపీటీసీలు వార్డు మెంబర్లు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బాడంగిలో ప్రజాప్రతినిధులకు శిక్షణ





బాడంగి, ప్రభాతవార్త : మండల పరిధిలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు గ్రామ నీటి భద్రత , గ్రామ పంచా యతీ స్థాయిలో కమ్యూనిటీ భాగస్వామ్యంపై సర్పంచ్లు, ఎం.పి.టి.సి సభ్యులు, వార్డ్ సభ్యులకు శిక్షణ నిర్వహించబడింది. కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ ఎస్. రామకృష్ణ గారు అధ్యక్షత వహించగా, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (లీశి), వైస్ ఎంపీపీ1, వైస్ ఎంపీపీ2, ఏఓ, డిప్యూటీ ఎంపీడీఓ, ఇతర అధికారులు హాజరయ్యారు. గౌరవ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గారు, మండల వైస్ ఎంపీపీ1 గారు మరియు మండల వైస్ ఎంపీపీ2 గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిక్షణలో భాగంగా గ్రామ నీటి భద్రత ప్రాముఖ్యతను వివరించడం తో పాటు గ్రామ స్థాయిలో నీటి వనరుల సంరక్షణ, వినియోగం , నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ఎలా ఉండాలో వివరించారు. ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది సమన్వయంతో గ్రామ అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు. ఈ శిక్షణ ద్వారా సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు మరియు వార్డ్ సభ్యులు తమ తమ గ్రామాల్లో నీటి భద్రత మరియు కమ్యూనిటీ భాగస్వామ్యంపై అవసరమైన అవగాహనను పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

అధికారులు గైహాజరుతో సర్వసభ్య సమావేశం

## సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు



బలిజిపేట, మార్చి 25, ప్రభాతవార్త : బలిజిపేట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ ఎంపీపీ అధ్యక్షురాలు గుడివాడ నాగమణి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా దివంగత పెద్దంపేట ఎంపీటీసీ సభ్యులు మొదలు సాంబమూర్తికి నివాళులు అర్పించారు తర్వాత కార్యక్రమాన్ని ఈ కొద్దిమంది అధికారులు మాత్రమే హాజరై వివిధ శాఖల అధికారులపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి జడ్పిటిసి రవికుమార్ అధికారులు లేని సర్వసభ్య సమావేశం ఎందుకు నిర్వహిస్తున్నారు. అని వారిపైన తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంచార్జ్ ఎంపీడీవో నగేష్ కు తెలిపారు అధికారులు గై హాజరు పై వారికి మెమోలు ఇప్పించవలసిందిగా కోరారు ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు అలజంగి రవికుమార్ మరియు ఎంపీపీ గుడివాడ నాగమణి అధికారులు గై హాజరుపై ఈ కార్యక్రమాన్ని వేరే తేదిలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించాలని అధికారులు కోరారు. దానికి అధికారులు ఉన్నతాధికారులతో చర్చించి తెలియపరుస్తామని తెలిపారు తర్వాత సర్పంచులు పదవులకు ఏప్రిల్ 2వ తేదీ ముగియంతో వారికి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుడివాడ నాగమణి జడ్పిటిసి రవికుమార్ వైస్ ఎంపీపీ సాయిరాం పదవీకాలం ముగింపు కావడంతో సర్పంచులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ బాలమురళీకృష్ణ ఇంచార్జ్ ఎంపీడీవో నగేష్ ఎంపిటిసిలు సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలు పరిశుభ్రంగా ఉండాలి : ఎంపీడీవో



దత్తిరాజేరు, మార్చి 25, ప్రభాతవార్త : మండలంలో ని అన్ని గ్రామ పంచాయతీలు పరిశుభ్రంగా ఉండాలని ఎంపీడీవో కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ రూమ్లో. సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లకు ఒక్కరోజు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. శిక్షణలో ప్రజాప్రతినిధులకు గ్రామాల అభివృద్ధి కొరకు పలు సలహాలు సూచనలు తెలి యజేశారు. గ్రామాల్లో ప్రధానంగా త్రాగునీరు సమస్య ఉండకూడదన్నారు. గ్రామాల పరిశుభ్రం కొరకు పారిశుద్ధం బ్లీచింగ్ వాటర్ ట్యాంక్ క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలన్నారు. కాలువలో చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాలలో నిరక్షరాశులు లేకుండా పంచాయతీలను అభివృద్ధి పరచాలన్నారు. శిక్షకుడిగా కార్యదర్శి మహేష్ గ్రామాల అభివృద్ధి కొరకు సర్పంచులకు శిక్షణ ఇచ్చారు. సర్పంచ్లతో వ్రాత పరీక్షలు రాయించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్లు ఎంపీటీసీ వార్డు మెంబర్లు ట్రెనింగ్ శిక్షకుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కోళ్ల జన్మదిన వేడుకలు



కొత్తవలస, మార్చి 25, ప్రభాతవార్త : నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలితకుమారి జన్మదిన వేడుకలు బుధవారం కొత్తవలసలో అత్యంత వైభవంగా జరిగాయ. మండ్నల నుంచి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజలు తరలివచ్చి ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై చూపిస్తున్న ఈ ప్రేమాభిమానాలు ఎంతో సంతృప్తిని ఇస్తున్నాయని, నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం అంకితభావంతో కృషిచేస్తానని పునరుద్ఘాటించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని అభిమానులు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తవలస మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెరీర్ రథం ద్వారా విద్యార్థులకు అవగాహన



కురుపాం, మార్చి 24, ప్రభాత వార్త కెరిర్ రథం ద్వారా విద్యార్థులకు సరైన దిశ నిర్దేశం చేయడం జరుగుతుందని జిల్లా కెరియర్ నెంబర్ హెల్త్ కౌన్సిలర్ అనంతరా తెలిపారు బుధవారం కెరియర్ పేస్ట్ 2026లో భాగంగా కురుపాం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కెరీర్ రథం సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు ముఖ్యంగా 10వ తరగతి పరీక్షలు నేపథ్యంలో వారిలో ఉన్న భయాందోళన తగ్గించేలా సూచనలు ఇచ్చారు పాలిటెక్నికల్ ఐటిఐ ఎంటర్ కోర్సులు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూరల్ ఎస్ఐగా రవీంద్రరాజ్ బాధ్యతలు



సాలూరు, మార్చి 25, ప్రభాతవార్త : సాలూరు గ్రామీణ ఎస్.ఐ.గా బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్ లో బి.రవీంద్రరాజ్ భాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన నర్సింహమూర్తి సుమారు మూడుమాసాల క్రితం ఇతర ప్రాంతానికి బదిలీపై వెళ్లిపోవడం జరిగింది. అలాగే పార్వతీపురం జిల్లా ఎస్పీ ఆఫీస్ సైబర్ క్రైమ్‌లో ఎస్.ఐ.గా విధులు నిర్వహిస్తున్న రవీంద్రరాజ్ ఇక్కడకు బదిలిపై వచ్చి చార్జ్ తీసుకున్నారు. ఈ సంధర్భంగా రూరల్ పోలీస్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు. గంజాయి వంటి మారకద్రవ్యాల అక్రమరవాణా అరికడతానని అలాగే శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేకదృష్టి సారిస్తానని ఎస్ఐ స్థానిక విలేఖరులకు క్లారిటీ ఇచ్చారు.

## నాయుడువలసలో రైతన్న మీకోసం కార్యక్రమం





రామభద్రపురం, ప్రభాతవార్త: నాయుడువలస గ్రామంలో రైతున్న మీకోసం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి అమరా శివ మాట్లాడుతూ సాంప్రదాయ పంటలు నుండి వాణిజ్య పంటలకు, ఉద్యానవన పంటలు ఐన ఆయిలపామ్, పండ్ల తోటలు, కూరగాయలు సాగు చేయడం వలన అధిక ఆదాయం వస్తుంది అని తెలిపారు అదే విధంగా అపరాలు పంటలు సాగు చేసేటప్పుడు కలుపు మందులు, సమగ్ర పోషకాలు వాడడం వలన అధిక దిగుబడి వస్తుంది మరియు భూసారం కూడా మెరుగు అవుతుంది అని తెలిపారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మూడవ విడత 600000 విడుదల చేసారు అని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి నడిమింటి సత్యం , గంట చిన్నం నాయుడు , రైతులు , రైతు సేవా కేంద్ర సిబ్బంది శి. రాము, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటరమణ పాల్గొన్నారు.

## రాజేష్ మాస్టారుని అభినందించిన లోకేష్



నెల్లిమర్ల, మార్చి 25, ప్రభాతవార్త: మండలంలోని గుషిణి పంచాయతీ చనమల్లుపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కౌలురి రాజేష్ రాసిన "అమోద" అనే పుస్తకాన్ని, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. అమోద పుస్తకం, ఆర్ట్ బేస్డ్ టీచింగ్ మెథడ్స్ ద్వారా తన క్లాస్రూమ్‌లో చేసిన కృత్యాలు ద్వారా విద్యార్థులు సామర్థ్యాలు ఎలా మెరుగు పడ్డాయో అన్న అంశాలను ఈ పుస్తకంలో పొందుపరిచిన్నట్లు ఉపాధ్యాయుడు రాజేష్ మంత్రి లోకేష్‌కు వివరించారు . ఈ పుస్తకంలో అంశాలు, కృత్యాలను మంత్రి చూసి రాజేష్ మాస్టార్‌ని అభినందించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## లక్కవరపుకోటలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



లక్కవరపుకోట, మార్చి 25, ప్రభాత వార్త : శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యు రాలు శ్రీమతి కోళ్ల లలితకుమారి జన్మదిన వేడుకలు బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. ఎల్.కోటలోని ఆమె నివాసం వద్ద ఈ సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. నియోజకవర్గ పరిధి లోని ఐదు మండలాల నుంచి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజలు తరలివచ్చి ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తనపై చూపిస్తున్న ఈ ప్రేమాభిమానాలు ఎంతో సంతృప్తిని ఇస్తున్నాయని, నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం అంకితభావంతో కృషి చేస్తానని పునరుద్ఘాటించారు. అందరిని తమ్ముడు అన్నయ్య మావయ్య నాన్న అని ఎటువంటి అహం లేకుండా నాయకులు, కార్యకర్తలు అందరిని సొంతం అనేలా వ్యవహరించే లలితమ్మ అంటే అందరికి గౌరవం ఆమె ఇప్పుడు సంతోషంగా ఉన్నత హోదాలో ఉండాలి అని మనసారా కోరుకుంటూ ఎందరో అభిమానులు మనసారా ఆమెకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారు నియోజకవర్గం మొత్తంలో వున్నారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ స్వయంగా మెసేజ్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం. కార్యక్రమంలో ఐదు మండలాల కూటమినాయకులు కార్యకర్తలు శ్రీ రాంపురం స్టీల్ ఎక్చేంజి ఇండియా లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన సతీష్‌రాజు



విజయనగరం, మార్చి 25, ప్రభాతవార్త : భట్రాజు సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ . సి. హెచ్. సి. ఎస్. వి. రాజు (సతీష్ రాజు) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐ టి, హెచ్ ఆర్ డెవలప్‌మెంట్ ఆర్ టి జి శాఖల మంత్రి నారా లోకేష్ ను బుధవారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సమావేశంలో ఏ.పీ భట్రాజు సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ సరికొండ వెంకటేశ్వరరాజు పాల్గొని అమరావతిలో భట్రాజు భవన్, శ్రీశైలంలో భట్రాజు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం మంజూరు చేయడంతోపాటు ఏపీ భట్రాజు సంక్షేమ, అభివృద్ధి సంస్థ డైరెక్టర్ల నియామకంపై చర్చించారు.

## జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం పొడిగింపు

శృంగవరపుకోట, మార్చి25, ప్రభాతవార్త : జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం పొడిగించారని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు. ఈనెల 29వ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగనుందన్నారు. జనసైనికులు అందరూ తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలని ఇంచార్జ్ వబ్బిన తెలిపారు.

## అట్టహాసంగా రెండు వంతెనలు ప్రారంభం



వేపాడ, మార్చి 25, ప్రభాతవార్త: మూడు జిల్లాల ప్రజలకు అత్యవసరమైన కృష్ణారాయుడుపేట వంతెన ను, మండల ప్రజలకు అవసరమైన బల్లంకి వంతెనను మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ,శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి బుధవారం హట్టహాసంగా ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేశారు. విశాఖ పట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాలను అనుసంధానిస్తూ గతంలో కూలిపోయిన కల్వర్టును కోటి రూపాయలు జీవీఎంసీ నిధులతోను, 43.65 లక్షల వ్యయంతో బల్లంకి వంతెనను పూర్తి చేశారు. ఈ వంతెనల ద్వారా ఈ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులు తీరిపోయాయని, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రజల సమస్యలను గుర్తించి త్వరితగతిన నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు తెలిపారు. అనంతరం శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కేక్ కట్ చేసి కార్యకర్తలు అభిమానుల మధ్య ఆమె పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమాల్లో జనసేనటీడీపీ కూటమి నేతలు, కార్యకర్తలు , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

### - పార్టీ శ్రేణులకు మాజీమంత్రి బొత్స సత్యనారాయణ పిలుపు



గరివిడి, మార్చి 25, ప్రభాతవార్త: వైఎస్ఆర్‌సిపి బలోపేతమే ధ్యేయంగా ప్రతీఒక్కరూ పనిచేయాలని శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. స్థానిక ఆయన కార్యాలయంలో బుధవారం సాయంత్రం మెరకముడిదాం, గరివిడి మండల వైకాపా నాయకులు తో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ శక్తి వంచన లేకుండా పనిచేయాలని సూచించారు. కార్యకర్తలే పార్టీ కి వెన్నెముక అని ఆయన అన్నారు. సమావేశంలో పార్టీ పురోభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఆయన నాయకులు కి దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో మాజీ4ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఇరుమండలాల వైకాపా నాయకులు మీసాల విశ్వేశ్వర రావు, కోట్ల విశ్వేశ్వర రావు, మీసాల విజయ లక్ష్మి, తాడ్డే వేణుగోపాల్ నాయుడు, సిరిపూరి వెంకట రమణ రాజు, పల్లె కేశవరావు , వాకాడ శ్రీనివాసరావు, గుడివాడ వెంకట శ్రీరాములు నాయుడు ,కొనిషి కృష్ణం నాయుడు, బొత్స అనూష, బొత్స సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ కాలేజీలో ప్రవేశాలకు దరఖాస్తులు

లక్క వరపు కోట మార్చి 25 ప్రభాత వార్త )మండలం లోని ఎల్ కోట మండల కేంద్రం లో గల ఏ పి మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీ లో 202627 ఆర్థిక సంవరానికి గాను ఇంటర్ మొదటి ఏడాది ఏం పి సి బై పి సి ఏం ఈ సి సి ఈ సి గ్రూప్ లలో ప్రవేశాలకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ట్లు ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు బుధవారం తెలిపారు పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు బి సి మైనారిటీ ఓ సి ఈ డబ్ల్యూ ఎస్ సామజిక వర్గం కి చెందిన వారు ఒన్ లైన్ లో 304/2026 లోపు 200 రూపాయలు అలాగే ఎస్ సి ఎస్ టీ వారు 150 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి అని మరింత సమాచారం కోసం 9491518396 ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి అడగవచ్చు అని ప్రిన్సిపాల్ తెలిపారు దూర ప్రాంతాలకు చెందిన విద్యార్థినిలకు హాస్టల్ సదుపాయం కలదు అయన తెలిపారు.

